بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ      نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ      وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా**

**బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము - బైతుల్ ఫుతూహ్ లండన్**

**దివి: 21.03.2014** **నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ తరపున**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన సత్యము, సంకేతములు. అద్భుతాలను ప్రస్తావించిన వ్యాఖ్యానములను నేడు నేను తెలిపెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అవతరణ, సత్యము గురించి చంద్ర, సూర్య గ్రహణపు సంకేతమును ప్రవేశపెట్టుచు ఇట్లు తెలిపిరి. సహీ దారెఖుత్నీలో ఒక హదీసు గలదు. ఇమామ్ బాఖిర్ ఇట్లు తెలిపిరి.

اِنَّ لِمَھْدِیِّنَا اٰیَتَیْنِ لَمْ تَکُوْنَا مُنْذُ خَلْقِ السَّمٰوَاتِ وَالْاَرْضِ یَنْکَسِفُ الْقَمَرُ
لِاَوَّلِ لَیْلَۃٍ مِّنْ رَمَضَانَ وَتَنْکَسِفُ الشَّمْسُ فِی النِّصْفِ مِنْہُ

అనగా మన మహ్దీ కొరకు రెండు సంకేతములు గలవు. అల్లాహ్ భూమ్యాకాశములను పుట్టించినప్పటి నుండి ఏ ప్రవక్త, సందేశహరుని కాలములో ఈ రెండు సంకేతములు ప్రత్యక్షము కాలేదు. వాటిలో ఒకటేమనగా మహ్దీ మ'హూద్ కాలములో రమజాన్ మాసములో చంద్రునికి దాని మొదటి రాత్రి 13వ తేదీన గ్రహణమేర్పడును. సూర్య గ్రహణము దాని రోజులలో మధ్య రోజు అనగా రమజాన్ మాసములో 28వ తేదీన ఏర్పడును. ఇటువంటి సంఘటన ఆది నుండి ఏ ప్రవక్త, సందేశహరుని కాలములో ప్రత్యక్షము కాలేదు. మహ్దీ మ'హూద్ కాలములో అది నిర్ణయించబడెను. నా కాలములోనే 12 సం॥ల క్రితం రమజాన్ మాసములో ఈ లక్షణముతో కూడిన చంద్ర, సూర్య గ్రహణము సంభవించినట్లు ఇప్పుడు ఆంగ్ల, ఉర్దు పత్రికలన్నియు, మొత్తం ఖగోళ నిపుణులు సాక్ష్యులుగా నున్నారు. ఒక హదీస్‌లో ప్రస్తావించబడినట్లు రెండు పర్యాయములు రమజాన్‌లో సంభవించెను. మొదటి సారి మన దేశములో రెండవ సారి అమెరికాలో, రెండు సార్లు కూడ హదీస్ సూచించినట్లు అదే తేదీలలో సంభవించెను. నేను తప్ప మరెవ్వరు ఈ గ్రహణము సమయమున మహ్దీ మ'హూద్ నేనేనని ప్రకటన చేయలేదు. నా వలె ఈ గ్రహణమును తన మహ్దీ ప్రకటనకు సాక్ష్యముగా వందలాది కరపత్రాలు, పత్రికలు ఉర్దు, ఫార్సీ, అరబీలో ప్రపంచము నందు ప్రచురించి ప్రకటించలేదు. కావున ఈ సంకేతము నా కొరకు ప్రత్యేకిచంబడినది. దీనిపై ద్వితీయ నిదర్శనము ఏమనగా 12 సం॥ల క్రితం ఇటువంటి సంకేతము ప్రత్యక్షమగునని అల్లాహ్ నాకు తెలిపియుండెను. ప్రత్యక్షము కాక ముందే ఆ వార్త బరాహీనె అహ్మదియ్యాలో ప్రచురితమై లక్షలాది మందిలో ప్రాచుర్యం పొందెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

ఈ హదీస్ 13 వందల సం॥ల తర్వాత పూర్తయిన ఒక పరోక్ష విషయముతో కూడినది. దీని సారాంశము

ఏమనగా మహ్దీ అవతరించినప్పుడు ఆ కాలములో రమజాన్ మాసములో 13వ తేదీన చంద్ర గ్రహణము, అదే నెలలో 28వ తేదీన సూర్య గ్రహణము సంభవించును. ఇటువంటి సంఘటన మహ్దీ మ'హూద్ తప్ప ఏ ప్రవక్తృత్వ ప్రకటనకర్త కాలములో సంభవించదు. ఇటువంటి విస్పష్ట పరోక్ష విషయమును తెలుపుట ప్రవక్త తప్ప మరెవ్వరికి సాధ్యము కాదు. అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ఇట్లు నుడివెను. لا یظہر علی غیبہ احدا الا من ارتضی من رسول అనగా అతడు తమ రహస్యముపై ఎవడిని జయించనివ్వడు. తమకు ప్రీతి పాత్రుడైన ప్రవక్తకు తప్ప. ఈ భవిష్యవాణి తన భావములో సంపూర్ణముగా పూర్తయినందున ఈ హదీస్ బలహీనమైనది, ఇది ఇమామ్ బాఖిర్ వ్యాఖ్యమనుట నిరాధార సాకులు మాత్రమే. .......యదార్థమేమనగా ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, పవిత్ర ఖురాన్ ఏ భవిష్యవాణి పూర్తి కావలెనని వీరు అస్సలు కోరుకోవడం లేదు. ఈ సత్య సంకేతము ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తగుటకు ఒక నిదర్శనము.

మరో సంకేతమును ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

సూర్యాస్తమయం తర్వాత నా తండ్రి మరణించుదురని నాకు తెలుపబడెను. మానవ స్వభావము వలన ఈ వార్త తెలిసి నాకు బాధ కలిగెను. మా ఆదాయ వనరులన్నియు వారిపై ఆధారపడియుండెను. వారు ఆంగ్ల ప్రభుత్వము తరపున గౌరవ వేతనము, బహుమానములో అధిక నగదు కూడ పొందుచుండిరి. అవి వారి జీవితము వరకే నను నిబంధన వుండెను. వారి వియోగము తర్వాత ఏమగునను ఆలోచన కలిగెను. కొరత, బహుశ బాధాతప్త రోజులు మాపై వచ్చుననే భయము కలిగెను. ఈ ఆలోచనలన్నియు విద్యుత్ కాంతి వలె అర క్షణము కంటే తక్కువ వ్యవధిలో హృదయములో కలిగెను. అప్పుడే కునుకు ఏర్పడి ఈ రెండవ దైవవాణి అందెను. الیس اللہ بکاف عبدہ అనగా అల్లాహ్ తమ దాసునికి చాలడా ? ఒక ఘోరమైన బాధాకర గాయము హఠాత్తుగా మంచిగైనట్లు ఈ దైవవాణితో హృదయమునకు శక్తి లభించెను. వాస్తవానికి దైవవాణిలో హృదయ ప్రోత్సాహము ప్రత్యేకత గలదు. దైవవాణిపై గల నమ్మకమే అందుకు పునాది. దైవవాణి పొందు ప్రకటన చేయువారిపై విచారము. ఇది అపోహనా ? షైతాన్ తరపుననా లేక దయామయుని తరపుననా ? అను సందేహములో పడుదురు. ఇటువంటి దైవవాణీల నష్టము లాభము కంటే ఎక్కువే వుండును. పవిత్ర ఖురాన్, ఇతర దైవ గ్రంథములను విశ్వసించునట్లు నేను వీటిని కూడ విశ్వసింతును. పవిత్ర ఖురాన్‌ను అల్లాహ్ శాసనముగా నమ్మినట్లు నేను నా పై అవతరించు వాణిని కూడ విశ్వసింతును. ఎందుకనగా దాని వెంట దైవ కాంతిని చూచెదను. దాని వెంట దైవశక్తులను పొందుతును. క్లుప్తముగా అల్లాహ్ నన్ను వృథా చేయడని నాకు الیس اللہ بکاف عبدہ దైవవాణి అందినప్పుడు గ్రహించితిని. అప్పుడు నేను ఖాదియాన్ వాసి నేటికి సజీవముగా నున్న ఒక హిందు క్షత్రి మలావల్‌కు ఈ దైవవాణి వ్రాసిచ్చి, మొత్తం సంఘటన తెలిపితిని. తర్వాత అతన్ని హకీమ్ మౌల్వి ముహమ్మద్ షరీఫ్ కలానూరి ద్వారా ఒక ఉంగరముపై చెక్కించవలెనని అమృత్సర్ పంపితిని. ఈ గొప్ప భవిష్యవాణికి అతన్ని సాక్ష్యముగా చెయవలెనని నేను ఆ హిందునూ నియమించితిని. మౌల్వి ముహమ్మద్ షరీఫ్ కూడ సాక్ష్యమగును. ఆ మౌల్విగారి ద్వారా ఆ ఉంగరము ఐదు రూపాయలలో సిద్ధమై నా వద్దకు చేరెను. అది నేటికి నా వద్ద గలదు. మా తండ్రి అల్పాదాయముపైనే మా ఆహార సౌలభ్యము విశ్రాంతి ఆధారపడియుండిన కాలములో ఈ దైవవాణి అందెను. బయటి వాడొక్కడు కూడ నన్ను ఎరుగువాడు కాదు. ఖాదియాన్ లాంటి మారూముల గ్రామములో నేను అపరిచితునిగా యుంటిని. ఆ తర్వాత అల్లాహ్ తన భవిష్యవాణి ప్రకారము

ప్రపంచమును నా వైపు మరల్చెను. వరుసగా ధన రూపములో నాకు సహాయము ఎంతగా అందించెననగా కృతజ్ఞత తెలుపుటకు నా వద్ద అక్షరాలు లేవు. నా పరిస్థితిని చూసి నెలకు 10 రూ॥లు వచ్చుననే నమ్మకము లేకుండెను. పేదలను మట్టి నుండి లేపు, గర్వితులను మట్టిలో కలుపు అల్లాహ్ నాకెంత వరకు సహాయమందించినాడనగా ఇప్పటి వరకు మూడు లక్షల రూ॥ వచ్చినవి. ఇంత కంటే ఎక్కువ కావచ్చును. అనేక సం॥ల నుండి విశ్రాంతి భవనములోనే నెలకు సగటున 15 వందల రూ॥ ఖర్చవుతుందనగా ఈ ఆదాయమును అంచనా వేయవచ్చును. ఇతర శాఖలు అనగా ధార్మిక కళాశాల, పుస్తకముల ముద్రణ వేరే గలవు. కనుక ఈ భవిష్యవాణి అనగా الیس اللہ بکاف عبدہ ఎంత స్పష్టముగా, సంపూర్ణముగా పూర్తయినదో చూడవలెను. ఇదొక అసత్యుని కార్యమగునా ? లేదా షైతాన్ అనుమానమగునా ? కానే కాదు. గౌరవము, అవమానము, క్షీణము, అన్నతి ఏవరి చేతిలో వున్నదో ఆ అల్లాహ్ కార్యమిది. నా ఈ ప్రకటనపై నమ్మకము లేనిచో ఈ వ్యవధిలో ఎంత ఆదాయ మార్గము తెరువబడినదో తెలుసుకొనుటకు ప్రభుత్వ రిజిస్టర్లను చూడుము.

జమాఅత్ అభివృద్ధి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాఖ్యములను ప్రవేశపెట్టిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు మనము చూచినట్లుగా అల్లాహ్ కృపానుసారము ఈ సంస్థ ప్రపంచములోని 204 దేశాలలో స్థిరపడి, కోట్ల సంఖ్యలో గలదు. ప్రపంచములోని ప్రతి మూలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశము ఎమ్.టి.ఏ ద్వారా అందుచున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు తమ రక్షణ గురించి అందిన ఒక దైవవాణిని హుజూరె అన్వర్ ప్రవేశపెట్టిరి. ఆ దైవవాణి ఇట్లు గలదు. یعصمك اللہ من عندہ ولولم یعصمك الناس ఈ క్రమంలో పాద్రి మార్టెన్ క్లార్క్ వ్యాజ్యమును హుజూర్ ప్రస్తావించిరి. పాద్రి మార్టెన్ క్లార్క్ హత్యారోపణ వారిపై చేసియుండెను. అల్లాహ్ మహిమాన్వితముగా వారిని నిర్దోషిగా చేసెను. హుజూర్ ఈ సంఘటనను ప్రస్తావించి ఈ భవిష్యవాణిని కూడ తెలిపిరి. فَبَرَّأَهُ اللہ مِمَّا قالوا وکان عند اللہ وجیھا అనగా అతనిపై మోపబడిన నింద నుండి అల్లాహ్ అతన్ని రక్షించెను. అతడు అల్లాహ్ దృష్టిలో పవిత్రుడు.

నేడు కూడ ఇది అద్భుతముగా పూర్తగుచున్నది. డా॥ మార్టెన్ క్లార్క్ ముని మనుమడు బహిరంగముగా మన ముందు నా ముత్తాత తప్పు మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ సత్యుడని తెలిపెను. సభలో స్పష్టముగా అన్నందున ఇది రికార్డయినది.

మౌల్వి గులాం దస్తగీర్ ఖుసూరీ వినాశనము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాఖ్యములను హుజూర్ అయ్యదహుల్లాహు తాలా ప్రవేశపెట్టిరి. మౌల్వి గులాం దస్తగీర్ ఖుసూరీ ముబాహల ఫలితముగా మరణించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనమయ్యెను.

ఆ తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ ప్రసాదించిన అరబి సాహిత్యము గురించి గల మహిమను హుజూర్ అయ్యదహుల్లాహు తాలా తెలుపుచు ఈ అంశములో వారి వ్యాఖ్యములను ప్రవేశపెట్టిరి.

తమ విశ్వాసపూరిత ప్రసంగమును కొనసాగించుచు హుజూర పుర్నూర్ ఇట్లనిరి.

ఈ కొన్ని చిహ్నములను నేను ప్రవేశపెట్టితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు ఇవి లక్షల్లో గలవు. ఇవన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనములు. ఇవి అంతము కాక

నేటికి కొనసాగుచున్నవి. ఈ చిహ్నాములను చూచి అల్లాహ్ కృపానుసారము వేలాది మంది అహ్మదియ్య సంస్థలో చేరి బైఅత్ చేయుచున్నారు. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికుని బైఅత్‌లో వచ్చుచున్నారు. అవును పలు చోట్ల అహ్మదీయులు ఇబ్బందులు, కష్టములను ఎదుర్కొనుచున్నారు. ఇన్షాఅల్లాహ్ అవి కూడ దూరమగును. వాటిని చూడగానే మన విశ్వాసము, నమ్మకము, జ్ఞానము నిశ్చయముగా పెరుగును.

చివరలో హుజూర్ దుఆ గురించి తెలుపుచు ఇట్లనిరి. సీరియా అహ్మదీయుల కొరకు ప్రత్యేక దుఆ అవసరము గలదు. పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు కూడ చాలా అవసరము గలదు. ఇటులనే పలు బాధలు, కష్టములు ఈజిప్టు అహ్మదీయులకు కూడ గలవు. వీరందరి ఆపదలను అల్లాహ్ దూరము చేయుగాక! ఈ విషయము పట్ల కూడ మనము ప్రత్యేక చిహ్నాము చూచువారమగు గాక! అటుల వీరు స్వతంత్ర్యముగా తమ ధర్మమును బహిర్గతము చేయవచ్చును. అల్లాహ్ ఆస్థానములో సాష్టాంగములు చేయువారు గాక! మనము ప్రార్థనలు, నమాజ్ చేయకూడదను ఆంక్షలు వున్న చోట అల్లాహ్ ఆ ఆంక్షలను ఎత్తివేయుగాక!

నేడు నేను నమాజుల తర్వాత గౌ॥ లతీఫా ఇల్యాస్ వాల్టీమోర్ యు.ఎస్.ఏ గారి పరోక్ష అంత్యక్రియ నమాజ్ చేయింతును. వీరు మార్చి 9వ తేదీన సాధారణ మరణము పొందిరి. انالله وانا اليه راجعون۔ వారి సద్గుణములను కూడ హుజూర్ వివరించిరి.